కదా! బాప్‌దాదా పిల్లల యొక్క విశాలకార్యాన్ని మరియు ప్రోగ్రామ్ చూసి సంతోషిస్తున్నారు. దేశవిదేశాలలో విశాలకార్యం యొక్క ఉత్సాహ, ఉల్లాసాలు మంచిగా ఉన్నాయి. ప్రతి ఒక్క బ్రాహ్మణాత్మలో విశ్వాత్మలపై జాలి, దయ ఉంది - మా సోదరీ సోదరులందరూ తండ్రి తన కార్యం చేస్తున్నారు అని తండ్రి యొక్క ప్రత్యక్షతా ధ్వని వినాలి, సమీపంగా రావాలి, సంబంధంలోకి రావాలి, అధికారి అవ్వాలి, పూజ్యదేవతలు అవ్వాలి లేదా ప్రసిద్ధి పొందిన 33 కోట్ల మందిలో వారిగానైనా అయినా కానీ ధ్వని తప్పక వినాలి అని. ఇటువంటి ఉత్సాహం ఉంది కదా? ఇప్పుడైతే 9 లక్షలమంది కూడా తయారుకాలేదు. కనుక మీ ప్రోగ్రామ్ అర్ధమైందా? మీ స్థితి యొక్క ప్రోగ్రామ్‌లోనే మీ విశ్వం తయారవుతుంది.

**దేశ విదేశాల బేహద్ బాబా యొక్క బేహద్‌సేవాధారి పిల్లలకు ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## పూజ్యదేవాత్మగా అయ్యేటందుకు
## సాధనం - పవిత్రతా శక్తి...... 14-11-87

**పవిత్రభవ అనే వరదానం ఇచ్చే బాప్‌దాదా తన యొక్క లైట్‌కిరీటధారి (ప్రకాశకిరీటం) పిల్లలతో మాట్లాడుతున్నారు:-**

ఈరోజు ఆత్మిక దీపమైన బాబా తన యొక్క దీపపురుగులని చూస్తున్నారు. ప్రతి ఒక ఆత్మిక దీపపు పురుగు తమ యొక్క ఉత్సాహ, ఉల్లాసాల అనే రెక్కలతో ఎగురుకుంటూ వచ్చి ఈ ఆత్మిక సభలోకి చేరుకున్నారు. ఈ ఆత్మిక సభ విచిత్రమైన మరియు అలౌకిక సభ దీని గురించి ఆత్మిక తండ్రికి మరియు ఆత్మిక పిల్లలకు మాత్రమే తెలుసు. ఈ ఆత్మిక ఆకర్షణ అనేది సహజంగా మాయ యొక్క ఆకర్షణ నుంచి విడిపించేది. ఎందుకంటే ఈ ఆకర్షణ ముందు మాయ యొక్క అనేక రకాలైన ఆకర్షణలు నీచంగా అనిపిస్తాయి.అసారంగా అనుభవం అవుతాయి.ఈ ఆత్మిక ఆకర్షణ అనేది సదాకాలికంగా వర్తమానం మరియు భవిష్యత్తులో అనేక జన్మలు హర్షితంగా తయారుచేస్తుంది. అనేరకాలైన దు:ఖం, అశాంతి యొక్క అలల నుండి తొలగించేది. అందువలనే ఆత్మిక దీపపు పురుగులు అన్నీ ఈ సభలోకి చేరుకున్నాయి.

బాప్‌దాదా దీపపుపురుగులను చూసి సంతోషిస్తున్నారు. అందరి మస్తకంలో పవిత్రమైన స్నేహం, పవిత్రమైన సంబంధం, పవిత్రజీవితం యొక్క పవిత్ర దృష్టి,వృత్తి యొక్క గుర్తులు మెరుస్తున్నాయి.అందరి తలపై ఈ అన్ని రకాలైన పవిత్రతకు గుర్తుగా లైట్ కిరీటం మెరుస్తుంది.సంగమయుగీ బ్రాహ్మణజీవితం యొక్క విశేషత - పవిత్రతకు గుర్తుగా ఈ లైట్‌కిరీటం ప్రతి ఒక బ్రాహ్మణ ఆత్మకి బాబా ద్వారా లభిస్తుంది. పవిత్రతయొక్క లైట్ కిరీటం రత్న జడిత కిరీటం కంటే అతి శ్రేష్టమైనది. మహానాత్మ,భాగ్యవాన్ ఆత్మ, ఉనతోన్నతమైన ఆత్మకి గుర్తు - ఈ కిరీటం. మీరందరూ ఈ విధమైన కిరీటధారి అయ్యారా? బాప్‌దాదా లేదా తల్లి - తండ్రి ప్రతి ఒక బిడ్డకి జన్మతోనే " పవిత్రభవ" యొక్క వరదానం ఇస్తున్నారు. పవిత్రత లేకపోతే బ్రాహ్మణ జీవితము

Created by Universal Document Converter

లేదు. ఆది నుండి అంటే స్థాపనా సమయం నుండి ఇప్పటివరకు పవిత్రత గురించే విఘ్నాలు వస్తూ వచ్చాయి. ఎందుకంటే పవిత్రత అనేది 21 జన్మలకి పునాది. పవిత్రత యొక్క ప్రాప్తి బ్రాహ్మణాత్మలైన మిమ్మల్ని ఎగిరేకళ వైపు సహజంగా తీసుకువెళ్ళడానికి ఆధారం.

ఏ విధంగా అయితే కర్మలగతి గుహ్యమైనదో అదేవిధంగా పవిత్రత యొక్క పరిభాష కూడా గుహ్యమైనది. పవిత్రత అనేది అనేక రకాలైన మాయా విఘ్నాలనుండి రక్షించుకునే ఛత్రఛాయ. పవిత్రతనే సుఖ,శాంతికి జనని అంటారు. ఏ రకంగా నైనా అపవిత్రత ఉంటే దు:ఖం, అశాంతి అనుభవం చేయిస్తుంది.కనుక రోజంతటిలో పరిశీలన చేసుకోండి – ఏ సమయంలోనైనా దు:ఖం, అశాంతి యొక్క అల అనుభవం అవుతుందా? అని.అనుభవం అవుతుంది అంటే దానికి బీజం అపవిత్రత. ముఖ్య వికారాల కారణంగా అయినా లేదా సూక్ష్మరూపం యొక్క వికారాల కారణంగా అయినా దు:ఖం అనుభవం అవుతుంది. పవిత్ర జీవితం అంటే దు:ఖం, అశాంతి అనేవి నామమాత్రంగా కూడా ఉండవు. ఏ కారణంగానైనా కొద్దిగా అయినా దు:ఖం అనుభవం అయితే కనుక సంపూర్ణ పవిత్రతలో లోపం ఉన్నట్లే. పవిత్ర జీవితం అంటే బాప్‌దాదా ద్వారా ప్రాప్తించిన వరదాని జీవితం. బ్రాహ్మణులు సంకల్పంలో మరియు నోటి ద్వారా కూడా ఎప్పుడూ ఈ మాట రాకూడదు – ఈ విషయం కారణంగా లేదా ఈ వ్యక్తి యొక్క వ్యవహారం కారణంగా నాకు దు:ఖం వస్తుంది అని.సాధారణంగా అప్పుడప్పుడు ఇటువంటి మాటలు మాట్లాడతారు లేదా అనుభవం కూడా చేసుకుంటున్నారు. ఇవి పవిత్ర బ్రాహ్మణ జీవితం యొక్క మాటలు కావు.బ్రాహ్మణ జీవితం అంటే ప్రతి సెకను సుఖమయ జీవితం.ఒకవేళ దు:ఖం యొక్క దృశ్యాలు జరిగినా కానీ ఎక్కడ పవిత్రతాశక్తి ఉంటుందో, అక్కడ వారు ఎప్పుడూ దు:ఖం యొక్క దృశ్యాలలో కూడా దు:ఖం యొక్క అనుభవం చేసుకోరు. దు:ఖహర్త, సుఖకర్త బాబా సమానంగా దు:ఖం యొక్క వాయుమండలంలో మరియు దు:ఖమయ వ్యక్తులకి సుఖ,శాంతి యొక్క వరదాని అయ్యి సుఖము, శాంతి యొక్క బిందువుని ఇస్తారు. మాస్టర్ సుఖకర్తగా అయ్యి దు:ఖాన్ని కూడా ఆత్మిక సుఖం యొక్క వాయుమండలంలోకి పరివర్తన చేస్తారు వారినే దు:ఖహర్త, సుఖకర్త అంటారు.

ఎలా అయితే విజ్ఞానశక్తి అల్పకాలికంగా దు:ఖం మరియు బాధని సమాప్తి చేస్తుందో అదేవిధంగా పవిత్రతాశక్తి అంటే శాంతి శక్తి దు:ఖం మరియు బాధని సమాప్తి చేయలేదా? విజ్ఞానం యొక్క మందులలోనే అల్పకాలిక శక్తి ఉన్నప్పుడు పవిత్రతా శక్తిలో, పవిత్రత యొక్క ఆశీర్వాదాలలో ఎంత శక్తి ఉంటుంది? సమయానుసారం ఎప్పుడైతే మానవులు మందుల వలన విసిగిపోతారో, జబ్బులు అతిలోకి వెళ్ళిపోతాయో అప్పుడు పవిత్ర దేవీ, దేవతలైన మీ దగ్గరికి ఆశీర్వాదాలు తీసుకోవడానికి వస్తారు మరియు మమ్మల్ని దు:ఖం, అశాంతి నుండి సదాకాలికంగా దూరం చేయండి అంటారు. పవిత్రత యొక్క దృష్టి,వృత్తి సాధారణమైన శక్తి కాదు. కొద్ది సమయం యొక్క శక్తిశాలి దృష్టి లేదా వృత్తి సదాకాలిక ప్రాప్తిని ఇస్తుంది. సమయానుసారం ఇప్పుడు శారీరక వైద్యులు మరియు వైద్యశాలలు పెరుగుతూ ఉన్నాయి అయినప్పటికీ వైద్యులకు ఖాళీ లేదు మరియు వైద్యశాలలలో కూడా స్థానం లేదు. రోగులు ఎప్పుడూ వరసపెట్టి ఉంటున్నారు. మున్ముందు మందు తీసుకోవడానికి వైద్యశాలలకు లేదా వైద్యుల దగ్గరికి కూడా వెళ్ళలేరు.

ఎక్కువ మంది నిరాశ అయిపోతే ఏం చేస్తారు? మందులతో నిరాశ అయిపోతే ఇక ఎక్కడికి వెళ్తారు? మీ దగ్గర కూడా వరస ఉంటుంది. ఏవిధంగా అయితే ఇప్పుడు మీ జడచిత్రాల

Created by Universal Document Converter

ముందు లేదా బాబా ముందు ఓ దయాళువూ! దయ చూపించండి అంటూ దయ లేదా ఆశీర్వాదాలు అడుగుతున్నారో అదేవిధంగా చైతన్య, పవిత్ర, పూజ్యాత్మలైన మీ దగ్గరకు ఓ పవిత్రదేవీ! లేదా ఓ పవిత్ర దేవా! మాపై దయ చూపించండి అంటూ అడగడానికి వస్తారు. ఈరోజుల్లో అల్పకాలిక సిద్ధులు చేసేవారి దగ్గరికి ఆరోగ్యం, సుఖం, శాంతి, దయ కొరకు ఎంతగానో భ్రమిస్తున్నారు! దూరం నుండి అయినా దృష్టి పడితే చాలు అనుకుంటున్నారు. కానీ మీరు పరమాత్మ చెప్పిన విధి ద్వారా సదా సిద్ధి స్వరూపంగా అయ్యారు.ఎప్పుడైతే అల్పకాలిక తోడు సమాప్తి అయిపోతుందో అప్పుడిక ఎక్కడికి వెళ్తారు?

అల్పకాలిక సిద్ధి చేసేవారు వారు కూడా అల్పకాలిక పవిత్రత యొక్క విధుల ద్వారానే ఆ అల్పకాలిక సిద్ధిని పొందుతున్నారు. కానీ అది సదా నడవదు.ఇది కూడా అంతిమంలో పై నుండి వచ్చిన ఆత్మలకి, పవిత్ర ముక్తిధామం నుండి వచ్చిన కారణంగా మరియు డ్రామా నియమానుసారం,సత్వప్రధాన స్థితి ప్రమాణంగా,పవిత్రత యొక్క ఫల స్వరూపంగా అల్పకాలిక సిద్ధులు లభిస్తాయి కానీ కొద్ది సమయంలోనే వారు సతో,రజో, తమో అనే మూడు స్థితులు దాటే ఆత్మలు కనుక ఆ సిద్ధి సదాకాలికంగా ఉండదు. అది పరమాత్మ విధి ద్వారా లభించిన సిద్ధి కాదు. అందువలనే అక్కడక్కడ స్వార్ధం లేదా అభిమానం ప్రాప్తిని సమాప్తి చేసేస్తుంది, కానీ పవిత్రాత్మలైన మీరు సదా సిద్ధి స్వరూపులు, సదాకాలిక ప్రాప్తిని ఇచ్చేవారు. కేవలం చమత్కారం చూపించేవారు కాదు కానీ మెరిసే జ్యోతిస్వరూపంగా తయారుచేసేవారు.అవినాశి భాగ్యంయొక్క మెరిసే సితారగా తయారుచేసేవారు. అందువలనే ఈ తోడులన్నీ కొద్ది సమయం కొరకే మరియు చివరికి పవిత్రాత్మలైన మీ వద్దకే బిందువు తీసుకోవడానికి వస్తారు. కనుక సుఖ శాంతికి తల్లి అయిన పవిత్రాత్మలుగా అయ్యారా? ఇంతగా ఆశీర్వాదాల స్టాక్ జమ చేసుకున్నారా లేదా ఇప్పటివరకు ఇంకా మీ కొరకే ఆశీర్వాదాలు అడుగుతున్నారా?

కొంతమంది పిల్లలు ఇప్పుడు కూడా బాబాని ఆశీర్వాదాలు ఇవ్వు అని అడుగుతున్నారు. ఇలా అడిగేవారు దాత ఎలా అవుతారు? అందువలనే పవిత్రతా శక్తి యొక్క మహానత (గొప్పతనాన్ని) తెలుసుకుని పవిత్రంగా అంటే పూజ్య దేవాత్మలుగా ఇప్పటినుండే అవ్వండి. అంతిమంలో అయిపోతాము అనుకోకండి.చాలా సమయం నుండి జమ అయిన శక్తియే అంతిమంలో పనిచేస్తుంది. కనుక పవిత్రత యొక్క గుహ్యగతి ఏమిటి? అనేది అర్ధమైందా! పవిత్రత అంటే సదా సుఖ,శాంతి తల్లి. ఇదే పవిత్రత యొక్క గుహ్యత! సాధారణ విషయం కాదు. బ్రహ్మాచారిగా ఉంటున్నాము, పవిత్రంగా అయిపోయాము అనుకుంటున్నారు కానీ పవిత్రత అనేది తల్లి.సంకల్పం ద్వారా, వృత్తి ద్వారా, వాయుమండలం ద్వారా, వాణీ ద్వారా, సంపర్కం ద్వారా సుఖ, శాంతి యొక్క తల్లిగా అవ్వాలి – వీరినే పవిత్ర ఆత్మ అంటారు. కనుక ఎంతవరకు తయారయ్యారు అనేది పరిశీలన చేసుకోండి.

ఈరోజు చాలామంది వచ్చారు! నీటి యొక్క అడ్డుకట్ట ఎలాగైతే తెగిపోతుందో అలాగే నియమాల బంధన త్రెంచేసి వచ్చేశారు. కానీ నియమంలో లాభం ఉంటుంది. నియమానుసారం వచ్చిన వారికి ఎక్కువ లభిస్తుంది; అలల వలె కొట్టుకువచ్చేస్తే సమయం ఉండదు కనుక కొంచెమే లభిస్తుంది. బంధన్ముక్తుడైన బాప్‌దాదా కూడా బంధనలోకి వస్తున్నారు చూడండి. ఇది స్నేహ బంధన.స్నేహంతో పాటు సమయం యొక్క బంధన కూడా ఉంది.శరీరం కూడా బంధనే కదా!

Created by Universal Document Converter

కానీ ప్రియమైన బంధన, అందువలనే బంధనలో కూడా స్వతంత్రంగా ఉంటున్నారు. బాప్‌దాదా చెప్తున్నారు - భలే వచ్చారు, మీ ఇంటికి చేరుకున్నారు. మంచిది.

**నలువైపుల ఉన్న పరమ పవిత్ర ఆత్మలకు, సదా సుఖ, శాంతికి తల్లి అయిన పావనాత్మలకు, సదా పవిత్రత యొక్క శక్తి ద్వారా అనేక ఆత్మల దు:ఖం మరియు బాధను దూరం చేసే దేవాత్మలకు, సదా పరమాత్మ యొక్క విధి ద్వారా సిద్ధిని పొందే సిద్ధిస్వరూప ఆత్మలకు బాప్‌దాదా యొక్క స్నేహ సంపన్న ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## శాంతి శక్తిని జమ చేసుకునే సాధనం - అంతర్ముఖి మరియు ఏకాంతవాసి స్థితి ......18-11-87

**చైతన్య శాంతిదేవ్ ఆత్మలకు శాంతి శక్తిని జమ చేసుకునే ప్రేరణ ఇస్తూ సర్వశక్తివంతుడైన బాప్‌దాదా మాట్లాడుతున్నారు:-**

ఈరోజు సర్వశక్తివంతుడైన బాప్‌దాదా తన యొక్క శక్తిసేనని చూస్తున్నారు. ఈ ఆత్మిక శక్తి సేన విచిత్రమైన సేన. పేరు ఆత్మిక సేన కానీ విశేషంగా శాంతి,శక్తినిచ్చే అహింసకసేన.కనుక ఈరోజు బాప్‌దాదా ప్రతి ఒక శాంతిదేవ్ పిల్లలని చూస్తున్నారు. ప్రతి ఒక్కరు శాంతి శక్తిని ఎంతగా జమ చేసుకున్నారు? అని.ఈ శాంతిశక్తియే ఆత్మిక సేనకి విశేష శస్త్రం. అందరూ శస్త్రధారులే కానీ నెంబర్‌వారీగా ఉన్నారు. శాంతిశక్తి మొత్తం విశ్వాన్ని అశాంతి నుండి శాంతిగా చేస్తుంది.కేవలం మనుష్యాత్మలనే కాదు కానీ ప్రకృతిని కూడా పరివర్తన చేస్తుంది. శాంతి శక్తి గురించి ఇప్పుడు మరింత గుహ్యరూపంలో తెలుసుకోవాలి మరియు అనుభవం చేసుకోవాలి. ఎంత ఈ శక్తితో శక్తిశాలిగా అవుతారో, అంతగానే శాంతిశక్తి యొక్క మహత్వాన్ని, మహానతని ఎక్కువగా అనుభవం చేసుకుంటారు. ఇప్పుడు వాక్కు శక్తి ద్వారా, సేవాసాధనాల యొక్క శక్తిని అనుభవం చేసుకుంటున్నారు. మరియు ఈ అనుభవం ద్వారా సఫలత కూడా పొందుతున్నారు. కానీ వాణీ శక్తి లేదా స్థూలసేవ సాధనాలకంటే శాంతి శక్తి అతి శ్రేష్టమైనది. శాంతిశక్తి యొక్క సాధనాలు కూడా శ్రేష్టమైనవి. ఏవిధంగా అయితే వాక్కు శక్తి యొక్క సాధనాలు - చిత్రాలు, ప్రొజెక్టర్ లేదా వీడియో మొదలైనవి తయారు చేస్తున్నారో అదేవిధంగా శాంతిశక్తికి సాధనాలు - శుభసంకల్పాలు, శుభభావన మరియు నయనాల భాష.ఎలా అయితే నోటి భాష ద్వారా బాబా యొక్క మరియు రచన యొక్క పరిచయం ఇస్తున్నారో, అదేవిధంగా శాంతిశక్తి ఆధారంగా, నయనాల యొక్క భాష ద్వారా, నయనాల ద్వారా బాబా యొక్క అనుభవం చేయిస్తున్నారా! ఎలా అయితే ప్రొజెక్టర్ ద్వారా చిత్రాలు చూపిస్తారో అదేవిధంగా మీ మస్తకంలో మెరుస్తూ మీ యొక్క మరియు బాబా యొక్క చిత్రాన్ని స్పష్టంగా చూపించగల్గుతున్నారా! ఎలా అయితే వర్తమాన సమయంలో వాక్కు ద్వారా స్మృతియాత్ర యొక్క అనుభవం చేయిస్తున్నారో అదేవిధంగా శాంతిశక్తి ద్వారా మీ ముఖం ద్వారా రకరకాల స్మృతి యొక్క స్థితులు స్వతహాగా అనుభవం చేయించాలి. అనుభవం చేసుకునే వారు ఈ సమయంలో [illegible] స్థితి అనుభవం అవుతుంది లేదా

Created by Universal Document Converter